మనం
గోదావరి జిల్లాలు
శుక్రవారం | 23 | ఫిబ్రవరి | 2018 | పేజీలు : 8

# ప్రగతి పదంలో దూసుకుపోతున్న జె.ఎన్.టి.యు.కె

కాకినాడ మనం ప్రతినిధి: కాకినాడ జె.ఎన్.టి.యులో త్వరలో కొత్తగా రెండు కోర్సులు ప్రవేశ పెడుతున్నట్లు, ఇందులో మొదటిది అగ్రికల్చర్ ఇంజనీరింగ్,టెక్స్టైల్ ఇంజనీరింగ్‌ని ఉపకులపతి ప్రొ: వి.ఎస్.ఎస్ కుమార్ తెలిపారు.వచ్చే ఎం.సెట్ ను ఆన్‌లైనులో నిర్వహిస్తామని చెప్పారు. గురువారం ఆయన జె.ఎన్.టి.యు.కె విశ్వవిద్యాలయం లో చేపట్టిన,చేపట్టపోతున్న అభివృద్ధి కార్యక్రమాలను విలేఖర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన హాయాంలో రెండు సార్లు (2015-2018) స్నాతకోత్సవ వేడుకులు నిర్వహించామని చెప్పారు. జాతీయ స్థాయిలో ఉపకులపతుల సమావేశం నిర్వహించిసాంకేతిక విద్యలో తీసుకురావల్సిన విప్లవాత్మక మార్పులపై చర్చించామని తెలిపారు. పరిక్షల నిర్వహణలో పారదర్శకతను పాటించేందుకు జంబ్లింగ్ విధానాన్నిప్రవేశపెట్టామని ,మహిళా కళాశాలలకు మినహాయింపు నిచ్చామని చెప్పారు. పరిక్షాకేంద్రాలు 25 కిలోమీటర్లు పరిధిలో లేకపోతే వాటికి మినహాయింపును ఇవ్వడం జరిగిందిన్నారు. అలాగే పిహెచ్‌డి ప్రవేశాలను నిబందనలకు అనుగుణంగా కఠినతరమైన విధివిధానాలతో అమలు చేస్తున్నామని సిఫార్సులకు తావు లేకుండా అర్హత పొందిన అభ్యర్డులకే కల్పించామని చెప్పారు.



దీసిస్‌ను అతి గోప్యంగా పంపించి మూల్యాంకణం జరిపిస్తున్నామన్నారు. జె.ఎన్.టీయు.కె దిగ్విజయంగా ఎంసెట్ ను రెండు సార్లు నిర్వహించిందని, ఒకసారి ఆఫ్‌లైన్,మరోసారి ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించామని చెప్పారు.ఈ సారికూడా ఎం.సెట్ ప్రవేశ పరిక్షనుఆన్‌లైన్ విధానంలోనే నిర్వహిస్తామని తెలిపారు. త్వరలో పోలిస్ రిక్ర్యూట్ మెంట్, ఎన్టీఆర్ విద్యోన్నతి,ఏపి ట్రాన్స్ కో,ఏపి జెన్ కో మొదలుగు పోటి పరీక్షలను నిర్వహిస్తామని వివరించారు. విద్యార్డులు చేరని కొన్ని కోర్సులను మూసి వేస్తున్నట్లు తెలిపారు. ఉత్తీర్ణతా శాతాన్ని పెంచేందుకు రెండు సబ్జెక్టులలో మాత్రమే విద్యార్డులకు ఏడు లేదా ఎనిమిది గ్రేస్ మార్కులను కేటాయిస్తామన్నారు. విదేశి విద్యాలయాలతో అనుసంధానమై నిర్వహిస్తున్న ఐఐఎండిపి కోర్సుల స్ట్రక్చర్ మార్చి వారికి బీటెక్ మరియు ఎంటెక్ డిగ్రీలను ప్రదానం చేస్తున్నామని దీని ద్వారా విద్యార్థులు భారత దేశంలోని ఏపోటి పరీక్షకైనా అర్హులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ: కె.పూర్ణానందం, రిజిస్ట్రార్ ప్రొ.వివి సుబ్బారావు,ఓఎస్‌డి ప్రొ: కెవి రమణ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్ మెంట్ డైరక్టర్ అండ్ చీఫ్ ఇంజినీర్ ప్రొ వి.రవీంద్ర,ఆర్ అండ్ డైరక్టర్ ,పిఆర్‌ఓ ప్రొ.సిహెచ్ సాయిబాబు,డి.ఎ.పి ప్రొ.సి.హెచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
తూర్పుగోదావరి
శుక్రవారం
ఫిబ్రవరి -23
2018
పేజీలు 12

## జెఎన్‌టియుకెలో అగ్రి ఇంజినీరింగ్ కోర్స్

ప్రజాశక్తి-కాకినాడ

జెఎన్‌టియుకె ఆధ్వర్యాన త్వరలో అగ్రికల్చర్, టెక్స్టైల్ ఇంజనీరింగ్ కోర్సులు ప్రారంభిస్తున్నామని విసి ప్రొఫెసర్ విఎస్ఎస్.కుమార్ తెలిపారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన హయాంలో రెండుసార్లు స్నాతకోత్సవం నిర్వహించామని చెప్పారు. జాతీయ స్థాయిలో విసిల సమావేశం నిర్వహించి సాంకేతిక విద్యలో విప్లవాత్మక మార్పులపై చర్చించామని తెలిపారు. ఎంసెట్‌ను రెండుసార్లు ఆఫ్‌లైన్, ఒకసారి ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించామని చెప్పారు. ఈ ఏడాది కూడా ఎంసెట్‌ను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని తెలిపారు. పలు పోటీ పరీక్షలకు సంబంధించి పరీక్షలను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. ఈ సమావేశంలో రెక్టార్ కె.పూర్ణానందం, రిజిస్ట్రార్ వివి.సుబ్బారావు, ఓఎస్‌డి కెవి.రమణ, చీఫ్ ఇంజనీర్ వి.రవీంద్ర, పిఆర్ఓ ప్రొఫెసర్ సిహెచ్.సాయిబాబు, డిఎపి సిహెచ్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.